విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

ఎలక్షన్ టోకెన్లుకు నగదు ఇవ్వాలని మహిళల ధర్నా

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో జరిగిన 2019 సార్వత్రిక ఎన్నికలలో జనసేన పార్టీ తరఫున పుంగునూరు నియోజకవర్గంలో పోటీ చేసిన రామచంద్ర యాదవ్ 2000 వేలరూపాయల టోకెన్లు మాకు ఇచ్చారని వాటికి నగదు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మండల మరియు పట్టణానికి చెందిన దాదాపు 300 మంది మహిళలు బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన రామచంద్ర యాదవ్ వారికి ఓటేయాలని కోరుతూ తమకు 2000 రూపాయల టోకెన్లు ఇవ్వడం జరిగిందని ఎన్నికలు జరిగి మూడున్నర సంవత్సరం కావస్తున్న ఇంతవరకు మాకు నగదు ఇవ్వలేదని తెలిపారు మంగళవారం రోజు రాత్రి నుండి బుధవారం నా పట్టణ పరిధిలో ఎక్కడ చూసినా టోకెన్లకు నగదుఇస్తామని ఫ్లెక్సీల రూపంలో ఉండడంతో మా టోకెన్లను తీసుకొని రామచంద్రా యాదవ్ ఇంటికి వెళుతుండగా పోలీసులు మమ్మల్ని అడ్డుకోవడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేయడం జరిగిందన్నారు మహిళలకు టోకెన్లు ఇచ్చి నగదు ఇవ్వకుండా మోసగించిన రామచంద్ర యాదవ్ పై చర్యలు చేపట్టి మా టోకెన్లకు 2000 రూపాయలు ఇప్పించాలని కోరడం జరిగింది మహిళలను మోసగించిన ఏ నాయకుడు కూడా చరిత్రలో బాగా పడినట్లు లేదని మహిళలు హెచ్చరించడం జరిగింది పట్టణ పరిధిలో 30 యాక్ట్ అములు లో ఉన్నందున సభలు సమావేశాలు ధర్నాలు నిర్వహించే అవకాశం లేనందున మహిళలను అడ్డుకొని పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి:ఎంపీపీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : నేటి పోటీ ప్రపంచంలో మహిళలు విద్యార్థినిలు ప్రతి రంగంలోనూ ముందుండాలని ఎంపీపీ లతా బాలాజీ అన్నారు. కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బుధవారం ఉమెన్ ఎంపైర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ సి ఎస్ లత ఆధ్వర్యంలో లింగ వివక్షత పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితాన్ని గురించి వివరించారు. అనంతం ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీలు, విద్యార్థులతో సమానంగా ప్రతి అంశంలోనూ పోటీ పడాలని గుర్తు చేశారు. బాల్య వివాహాలు, మహిళ సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఉద్యోగ సాధన పై దృష్టి పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విష్ణు ప్రియ, లావణ్య, నర్మద, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

ఎంత చేసినా పాఠశాల రుణం తీర్చుకోలేం

విశాలాంధ్ర - వి. కోట: విద్యా బుద్ధులు నేర్పిన పాఠశాల కు ఎంత చేసినా రుణం తీర్చుకోలేమని స్థానిక యం.డి.హెచ్ ఎడ్యుకేషనల్ మరియు చారిటబుల్ ట్రస్ట్ అధినేత యం.డి.పవన్ కళ్యాణ్ అన్నారు. తాను అక్షరాలు నేర్చుకున్న కరిప్పల్లి పాఠశాల కు తన వంతుగా ఏదైనా చేయాలని నిర్ణయించుకొని గత రెండు సంవత్సరాలుగా కరిపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మధ్యహ్న భోజనం సమయంలో త్రాగునీరు (మినరల్ వాటర్) అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా నవంబర్ నెల వాటర్ బిల్ మొత్తాన్ని బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రరావు కు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన యం.డి.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ తను చదువుకున్న కరిపల్లి ఉన్నత పాఠశాల రుణం తీర్చుకుంటానని,తాను చదువుకున్న పాఠశాలకు ఎంత చేసినా తక్కువే అని అన్నారు. ,పాఠశాల ఆవరణ అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ విద్యార్థులను విద్య, సామాజిక ,నైతిక ,క్రీడా ,పోటీ రంగాలలో రాణించెందుకు పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేశారు.

కుమారగిరి కొండపై హెూమం

విశాలాంధ్ర - కార్వేటి నగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి సమీపం వద్ద కుమారగిరి కొండపై వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు 108 కలిశాలు ఏర్పాటు చేసి అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అలంకరించి అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. ఏమో ఈ హెూమం కార్యక్రమంలో భక్తులు తమిళనాడు నుంచి అలాగే వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొనడం విశేషం. ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో నిండి పోయింది. పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కుబడ్లు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె కేశవరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుప్పారెడ్డి పయని రెడ్డి, కుమార్ ఆచారి,, దీపక్ రెడ్డి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పేద ప్రజల కోసమే పని చేయాలి: ఎంపీపీ

విశాలాంధ్ర-పాలసముద్రం : మనం పేద ప్రజల కోసమే పనిచేయాలని ఎంపీపీ శ్యామల శివప్రసాద్ రాజు అన్నారు. బుధవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ మన ప్రభుత్వం రైతులు బాగుండాలి అన్న ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంటల బీమా సున్నా వడ్డీ రైతు భరోసా అనేక పథకాలను తీసుకువచ్చారని ఇవన్నీ వర్తించాలంటే పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పట్టు పరిశ్రమ దిన దిన అభివృద్ధి చెందుతుంది అన్నారు. మన మండలంలోని రైతులు కూడా పట్టు పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తుందన్నారు. తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్ శివ ప్రకాష్ రాజు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పాము కాటుకు కుక్క కాటుకు వ్యాక్సిన్లు ఎప్పుడూ అందుబాటులో ఉంచామన్నారు. అదేవిధంగా జడ్పిటిసి మాట్లాడుతూ జడ్పీ నిధులను ప్రతి ఒక్క గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఖర్చు చేశామన్నారు తర్వాత తాసిల్దార్ బాబు మాట్లాడుతూ పేద రైతులు డి ఫామ్ లేకుండా భూమి సాగు చేసుకుంటున్న రైతులను గుర్తించాలని రెవిన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఎంపీడీవో విద్యావతి మాట్లాడుతూ గ్రామంలో సచివాలయాల ద్వారా ప్రతి ఒక్క సమస్య పరిష్కారం అవ్వాలని వాలంటీర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ఏవో ఢిల్లీ బాబు మాట్లాడుతూ మనకు తుఫాన్ ప్రభావం ఉన్నందువల్ల ప్రతి ఒక్క రైతు తమ పంటను భద్రపరచుకోవాలన్నారు. నాట్లు వేసేవారు ఈ ఐదు రోజులు ఆగి వేసుకోవాలన్నారు. విద్యుత్ ఏఈ గోవిందరాజులు మాట్లాడుతూ ప్రమాదాల్లో ఉన్న ప్రతి ఒక్క విద్యుత్ లైన్లను బాగు చేశామని ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణం పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధితో రైతులకు, కూలీలకు ఆర్థిక అభివృద్ధి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: ఉపాధి హామీ పథకంతో రైతులకు, కూలీలకు ఆర్థిక అభివృద్ధి కలుగుతున్నదని ఏపీవో షౌకత్ అలీ అన్నారు. పులిచెర్ల మండలం ఎల్లంకి వారి పల్లె ,పోశం వారి పల్లెలో బుధవారం ఉపాధి హామీ పథకంలో 2023- 24 సంవత్సరానికి పనులు గుర్తింపు కోసం గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఏపీవో మాట్లాడుతూ ఉపాధి పథకంలో పండ్ల తోటలు పెంపకం భూ అభివృద్ధి, నీటి నిలవకుంటలో సప్లై ఛానల్ మరమ్మత్తులు , పొలం చుట్టూ కందకాలు తదితర పనులు మంజూరు చేస్తున్నామని రైతులు కూలీలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం చేపట్టబోయే పనులను గుర్తించారు. ఈ గ్రామ సభలో టి ఏ మహేంద్ర ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ నేత రామచంద్ర యాదవ్ పై దాడులా

యావత్తు యాదవ సమాజం ఖండించాలి - యావత్తు బిసి సమాజం ఏకం కావాలి
యాదవ సంక్షేమ భారత మహాసభల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు

విశాలాంధ్ర - పుంగనూరు: ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ ఇంటిపై గత రెండు రోజుల ముందుట జరిగిన దాడులను ఖండిస్తూ పరామర్శించదానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవ సంక్షేమ సంఘం నాయకులు బీసీ సంఘం నాయకులు బుధవారం రోజున రామచంద్ర యాదవ్ నివాసానికి విచ్చేసి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా యాదవ సంక్షేమ సంఘం భారత మహాసభల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాక వెంగళరావు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ పార్టీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి బీసీలపై ఎక్కడ చూసిన దాడులు జరుగుతున్నాయని అందులో భాగంగానే పుంగనూరులో ఉన్న ప్రముఖ పారిశ్రామికవేత్త యాదవ్ సమాజానికి చెందిన బీసీ నేత రామచంద్ర యాదవ్ ఇంటిపై వైసిపి గుండాలు రౌడీలు ప్రజలు చూస్తుండగా మూకుమ్మడిగా దాడులు చేయడం జరిగిందన్నారు. ఆయన ఇంటి తలుపులు తెరిచి ఉంటే రామచంద్రా యాదవ్ ను హత్యాయత్నం చేసేవారని ఆ దేవుని కృపతో తలుపులు తెరుచుకోకపోవడం వలన ఆయన ప్రాణాలు నిలబడ్డాయన్నారు. ప్రజా సేవలో భాగంగా ఆయన సొంత నిధులతో కార్యక్రమాలు చేపట్టడానికి ముందుకు వెళితే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో పోలీసులు అడ్డుకోవడం జరుగుతుందన్నారు .నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన కోసం అనేక పరిశ్రమల ప్రతినిధులతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తే అడ్డుకోవడం జరిగిందన్నారు. అదే రీతిలో నియోజకవర్గ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రైతుభేరి సభ ఏర్పాటు చేస్తే దాన్ని కూడా అడ్డుకోవడం జరిగిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలపైన ప్రతిపక్ష పార్టీలు చెందినవారు విమర్శలు చేస్తే ప్రతి విమర్శలు చేయాలే తప్ప వారి ఇండ్లపై దాడులు చేయడం మంచిది కాదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా రామచంద్ర యాదవ్తో పోరాడే శక్తి లేక ఇలాంటి ఘటనలకు పాల్పడడం దారుణమన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవ సమాజం బీసీ నాయకులు ఇలాంటి వారికి బుద్ధి చెప్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలంతా ఏకమై ఇలాంటి ఘటనలు ఖండించాలన్నారు రామచంద్రా యాదవ్ ఒక్కరు కారని యాదవ సమాజమంతా ఆయన వెంట ఉన్నారన్నారు. ఈ నియోజకవర్గ పరిధిలో వైయస్సార్ పార్టీలో ఉన్న యాదవ సంక్షేమ సంఘం సభ్యులు బయటకు వచ్చి రామచంద్ర యాదవ్ కు అండగా నిలవాలని కోరారు. దాదాపు రెండు గంటలు చేపు రామచంద్రా యాదవ్ ఇంటిపై దాడులు చేస్తే పోలీసులు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ సమాజం రామచంద్ర యాదవ్ ను పరామర్శ చేయడానికి వస్తుంటే ఎక్కడకక్కడ పోలీసులు నాయకులు అడ్డుకోవడం జరిగిందన్నారు. వైసీపీ శ్రేణులకు సహకరించిన అధికారులను సర్వీసుల నుండి తొలగించాలని ఉన్నత అధికారులు ను డిమాండ్ చేస్తున్నామన్నారు. వైసీపీ వారు 2000వేల రూపాయల ఫేక్ టోకెన్లు ముద్ర వేసి కొంతమంది మహిళలకు పంచి రామచంద్ర యాదవ్ ఇంటికి వెళ్తే టోకెన్ ఇస్తే 2000 రూపాయలు ఇస్తారని మరలా బీసీ నేతపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. పట్టణంలో ఫేక్ టోకెన్లులతో ఫ్లెక్సీల రూపంలో రామచంద్ర యాదవ్ పై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై పోలీసులు చర్యలు చేపట్టాలని కోరారు. దాడులు చేసిన వారిపై న్యాయపోరాటం చేస్తామన్నారు. అనంతరం రామచంద్రా యాదవ్ మాట్లాడుతూ నాపై జరిగిన దాడులను ఖండించిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలకు యాదవ సమాజానికి ప్రత్యక్షంగా నాకు మద్దతు తెలుపుతూ పరామర్శించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల సాయికుమార్ జాతీయ యాదవ మహాసభల రాష్ట్ర నాయకులు ఆవుల నరసింహ యాదవ్ కుప్పల శివ యాదవ్ లక్ష్మీ నరసింహ యాదవ్ రామ లక్ష్మీ యాదవ్ పాల్గొన్నారు.

దళితులంటే చంద్రబాబుకు ఎందుకు అంత అలుసు:నారాయణస్వామి

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : మాజీ సీఎం నారా చంద్రబాబు కు దళితులంటే ఎందుకు అంత అలుసో తెలియ రావడంలేదని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారాయణస్వామి మాట్లాడారు. చంద్రబాబు నాయుడుకి విద్యార్థి దశ నుండే కుల రాజకీయాల్లో చేయడంలో దిట్టని అన్నారు. మొదటగా దళితులు అంటే చూసేవాడని తెలిపారు. ఎన్టీఆర్ హయాంలోనేబీసీలకు న్యాయం జరిగిందని చంద్రబాబు నాయుడు హయాంలో దళితుల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కుల మతాలకు అతీతంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీబడుగు బలహీన వర్గాల ప్రజలను సమానంగా చూస్తున్నారని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి లబ్దిదారుడికి సంక్షేమ పథకాల అందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. బీసీల ఓట్లతోనే తాము విజయం సాధించామని చెబుతున్న చంద్రబాబు ఆ బీసీలకు ఏమి చేశారో చెప్పాలన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై నిరాధార స్టేట్మెంట్లు ఇస్తున్నారన్నారు. బీసీ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి 18750 రూపాయలు అందిస్తున్నారన్నారు. ఇంత చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి బీసీలకు ఏమీ చేయలేదని ప్రచారం చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడుకి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఆకాశం భూమికి ఉన్నంత తేడా ఉందన్నారు. కుప్పం ప్రాంతాన్ని చంద్రబాబు ఏనాడు అభివృద్ధి చేయాలని అనుకోలేదని, నేడు మంత్రి పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో కుప్పం ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి ఎదిగిన చంద్రబాబు విద్యార్థి దశ నుండి కుల రాజకీయాలను చేయడం మొదలు పెట్టాడన్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ను వాడుకుంటూ అవాసపాలు చేయాలని కుట్రపన్నాడన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆటం కలిగించేలా వ్యవహరించే వాళ్లను క్యాన్సర్ రోగులుగా పరిగనిస్తానని నారాయణస్వామి పేర్కొన్నారు. చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎన్ని కుట్రలు చేసిన 2024లో జగనే సీఎం అవుతారని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి కి వ్యతిరేకంగా రామచంద్రయ్య పాటలు రాయించడంతోపాటు ఆ పాటను వైరల్ చేయడం పై స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రశ్నించే అరే తప్ప ఎటువంటి దాడి చేయలేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నేత ఎమ్మార్సీ రెడ్డి పాల్గొన్నారు.

గేట్ పుత్తూరు వాసులకు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటుచేయండి

నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్: పుత్తూరు మున్సిపాలిటీ గేట్ పుత్తూరు నుండి ఎగువ పుత్తూరుకు వెళ్లే మార్గాన్ని రైల్వే వారు మూసివేయడం వలన వేలాదిమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ పుత్తూరు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు రైల్వే వారు ద్రౌపది సమేత ధర్మరాజుల గుడి ఎదురుగా వున్న రైల్వే మార్గాన్ని మూసివేసారు ప్రజల ఇక్కట్లు తెలుసుకున్న గాలి భాను ప్రకాష్ బుధవారం గేట్ పుత్తూరు వాసులతో కలిసి రైల్వే సీనియర్ ఇంజనీర్ మరియు సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేసినారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తిరుపతి జిల్లా పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో సుమారు 60వేల జనాభా ఉన్నారుప్రధానంగాగేటుపుత్తూరులో 25వేల పైచిలుకు జనాభా నివసిస్తున్నారు. వీరంతా మరమగ్గాలు మరియు అనేక రకాల కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. మరియు ఆ చుట్టుపక్కల సుమారు 20గ్రామాలు ఉన్నాయి. మొత్తంగా ప్రతిరోజూ సుమారు 50వేల మంది ఇదే రైల్వే లైను దాటుకుని టౌనుకు రాకపోకలు సాగిస్తుంటారు. ఈరోజు రైల్వే వారు ద్రౌపది సమేత ధర్మరాజుల గుడి ఎదురుగా ఉన్న రైల్వే మార్గాన్ని ఆకస్మికంగా మూసివేసినారుదీనివలన ప్రతి రోజూ సుమారు 50వేల మంది రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది కావున రైల్వే వారు వెంటనే స్పందించి అక్కడ ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేదా అండర్ బ్రిడ్జి ని ఏర్పాటు చేసినట్లయితే అందరికీ సౌకర్యంగా ఉంటుంది ఇక్కడ ప్రజానీకం యొక్క రాకపోకలు సుమారు 100సంవత్సరాల నుంచి సజావుగా జరుగుతూ ఉండేవి. ఎటువంటి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయకుండా ఉన్నఫలంగా ఆ మార్గాన్ని మూసివేయడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కనే అవకాశం ఉంది గతంలో మాజీమంత్రి మరియు టీడీపీ సీనియర్ నాయకులు అయిన గాలి ముద్దుకృష్ణమ నాయుడు రైల్వే అధికారులతో తరచూ సంప్రదించి ప్రజల అవసరాల దృష్ట్యా ఒక ఓవర్ బ్రిడ్జి మరియు ఒక అండర్ బ్రిడ్జిని నిర్మింపజేసారని తెలియజేశారు ప్రస్తుత ఎమ్మెల్యే మరియు మంత్రి అయిన రోజా ప్రజల సమస్యలు గాలికొదిలి తైతక్కలాడుతోందని.. ఇకనైనా ప్రజాసమస్యలపై శ్రద్ధ వహించి పుత్తూరు పట్టణ ప్రజల సమస్యలు తీర్చాలని పేర్కొన్నారు కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైల్వే అధికారులు ఫుట్ ఓవర్ బ్రిడ్జిని లేదా అండర్ బ్రిడ్జిని వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా కోరుకుంటున్నామనితెలియజేసారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గేటుపుత్తూరు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సీఎంజగన్కు స్వాగతం పలికిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : నెల్లూరు జిల్లా పర్యట నిమిత్తం విజయవాడ గన్నవరం విమానాశ్రయం నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పుష్పగుచ్చాలు అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై శ్రీకాళహస్తీశ్వర ఆలయ మాస్టర్ ప్లాన్ తదితర అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం వైఎస్ జగన్ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డిని సీఎం అభినందించారు.

అండర్ బ్రిడ్జి కనిపించాలని సిపిఎం పార్టీ ధర్నా

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలోని ద్రౌపతమ్మ గుడి ఎదురుగా ఉన్నటువంటి దారిని రైల్వే అధికారులు మూసి వేయడం వలన గేటు ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని అందుకు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దారి సౌకర్యం కల్పించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి ఆర్ వెంకటేష్ దళిత గిరిజన సంఘ జిల్లా కార్యదర్శి వై నందయ్య మాట్లాడుతూ గేట్ పుత్తూరుకు, చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు ముఖ్యమైన దారిగా గత 150 సంవత్సరాలుగా ప్రధాన దారిగాఉండడం జరిగింది. ఇక్కడ ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు రైల్వే అధికారులు అన్ని పార్టీ నాయకులు స్పందించి గేట్ పుత్తూరు ప్రజలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికుల సంఘం సుబ్రహ్మణ్యం శేఖర్ ప్రకాష్ మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి సూళ్లూరు పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుమార్తె వివాహానికి నెల్లూరు జిల్లాలో హాజరవుతున్న నేపథ్యంలో గన్నవరం నుండి ప్రత్యేక విమానంలో బుధవారం మధ్యాహ్నం 03.00 గం. కు రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్నారు. ముఖ్యమంత్రికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డీఐజీ రవి ప్రకాష్, కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి స్థానిక చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, అడిషనల్ ఎస్పీ కులశేఖర్ శ్రీకాళహస్తి ఆర్డిఓ రామారావు, డిఎస్పీ లు రామచంద్రయ్య, సురేంద్ర, నంద కిషోర్, ఏర్పోర్టు సి ఎస్ ఓ రాజశేఖర్ రేణిగుంట తహసిల్దార్ శివప్రసాద్ తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రితో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబులు కలిసి నెల్లూరుకు హెలికాప్టర్లో బయల్దేరి వెళ్లారు. ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా పర్యటన అనంతరం హెలికాప్టర్లో రేణిగుంట విమానాశ్రయం కు సాయంత్రం 5.00 గంటలకు చేరుకున్నారు. అనంతరం ప్రత్యేక విమానంలో గన్నవరంకు తిరుగు ప్రయాణమయ్యారు.

నిరుద్యోగులకు బాసటగా ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి జగన్ నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నారని శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. ఏపీఎస్ బీసీఎల్ లో పనిచేసే సూపర్ వైజర్లకు, సేల్స్ మెన్కు నెలసరి వేతనాలు పెంచడంతో బుధవారం వారు శ్రీకాళహస్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తమకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి తాము రుణపడి ఉంటామని ఉద్యోగులు తెలిపారు.

సర్పంచులు ఎంపీటీసీలకు శిక్షణ

విశాలాంధ్ర - కార్వేటి నగరం: గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక పై సర్పంచులు ఎంపీటీసీ లకు బుధవారం వెలుగు కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మోహన మురళి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ నిర్దేశించిన లక్షల కు అనుగుణంగా గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక లను రూపొందించడంపై శిక్షణా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ అభివృద్ధిపై పట్టు సాధించాలన్నారు. బుధవారం 11 పంచాయతీలకు సంబంధించిన సర్పంచులు ఎంపీటీసీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి లక్ష్మిపతి, సర్పంచ్ ధనంజయ వర్మ, రిసోర్స్ పర్సన్ లు హేమకుమార్, లోకేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు మెటీరియల్ పంపిణీ

పలమనేరు-విశాలాంధ్ర: ప్రభుత్వ పాఠశాలకు టిఏఆర్ఎల్ మెటీరియల్ ను ఎంఈఓ లీలారాణి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బోధనోపకరణాలను ఉపయోగించుకొని విద్యార్థులకు తెలుగు గణితం అభ్యసన సామర్థ్యాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈటిఏఆర్ఎల్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు ఇదివరకే రెండు విడతల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఉపకారణాలను ఉపయోగించి విద్యార్థులకు పూర్తి స్థాయిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర - పాలసముద్రం : జిల్లాకు తుఫాన్ ప్రభావం ఉన్నందువల్ల మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ బాబు అన్నారు. అదేవిధంగా పోలీస్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎక్కడైనా చెరువులకు కుంటలకు గండి పడే అవకాశం ఉందా అని ఎప్పటికప్పుడు పరవేక్షిస్తూ ఉండాలన్నారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త పరుచుకోవాలని అదేవిధంగా నాట్లు కొన్ని రోజుల తర్వాత వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విద్యావతి ఎంఈఓ రాజేంద్రప్రసాద్ ఏ ఎస్ ఐ మురుగేష్ డిటి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిపోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : బైరెడ్డిపల్లి మండలం ఆదర్శ పాఠశాలకు చెందిన తనుష్, జయ లక్ష్మి, పావనిఅనే విద్యార్థులు జానపద, నృత్య పోటీలు, శాస్త్రీయ సంగీతము, డ్రాయింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రిన్సిపాల్అనిత తెలిపారు. కళా ఉత్సవ కార్యక్రమంలో భాగంగా కార్వేటినగరం వారు ఈ పోటీలను నిర్వహించారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర- పలమనేరు:పలమనేరు మండలంలోని అయ్యంరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం శ్రీ దండపల్లి కృష్ణప్ప 5వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం అయ్యంరెడ్డిపల్లి శ్రీరంగరాజపురం కృష్ణాపురం పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్లేట్లు నోటు పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు లాంటి విద్యాసామాగ్రిని పిల్లలకు మిఠాయిలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణప్ప కుమారులు రామమూర్తి, క్రిష్ణాపురం ప్రధానోపాధ్యాయులు గురుమూర్తి, భాస్కర్ , గురునాథం గౌడు, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

షేక్ ఫిరోజ్కు పిహెచ్డి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు కి చెందిన షేక్ ఫిరోజ్ కు రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్లో గల భగ్వంత్ విశ్వవిద్యలయం పీహెచ్డి ప్రధానం చేశారు. ఫార్ములేషన్ అండ్ ఎవాల్యుషన్ ఆఫ్ మ్యుకోఅడిసివ్ థర్మోరివర్సిబల్ జెల్స్ ఫర్ రెక్టల్ డ్రగ్ డెలివరి అనే అంశం పై పరిశోధనలు చేసినందుకు పీ. హెడీ ప్రదానం చేశారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ కాలేజ్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా షేక్ ఫిరోజ్ ఉన్నారు.

తాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 6 వ వార్డులో గల కుందేటివారివీధిలో ఉన్న గిరిజన కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండు చేస్తూ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రొద్ద గోపి ఆధ్వర్యంలో బుధవారం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కుందేటివారి వీధి గిరిజన కాలనీలో సుమారు 50 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ కాలనీలో మూడు రోజులుగా తాగునీరు రావడం లేదన్నారు. స్థానిక వలంటీర్ కి సచివాలయ సిబ్బందికి మున్సిపాలిటీ నీరురాలేదని చెప్పారన్నారు. నీరు లేక పోవడంతో రైతుల పంటపొలాల్లో ఉన్న మోటర్ నీటి పై ఆదార పడుతున్నామని చెప్పినా వలంటీర్, సచివాలయ ఉద్యోగులు పట్టించుకున్న పాపాన పోలేదని వారు వాపోయారు. ప్రతి నెలా పన్నులు మాత్రం వారి ముక్కు పిండి కట్టించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి యానాది కాలనీకి తాగునీటిల బోరు లేదా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని డిమాండు చేశారు. లేని పక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేటి నుండి జిల్లాలో భారీ వర్షాలు

అన్ని మండలాలలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు కావాలి - జాలర్లు ఈనెల 10 వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్ళరాదు
పునరావాస కేంద్రాలు ఏర్పాటు కావాలి - ఏ ఒక్క మానవ, పశు నష్టం జరగడానికి వీలులేదు : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : బంగాళాఖాతంలో తుఫాను ప్రభావంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు నమోదు కానున్నాయని అధికారులు గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి సహాయక చర్యలు అందించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో సమావేశమై అన్ని మండలాల తహశీల్దార్లతో, ఎం.పి.డి.ఓ. లతో, స్పెషల్ ఆఫీసర్లతో జే.సి. డి.కె.బాలాజీ తో పాటు జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖతో మాట్లాడినప్పుడు ఉదయం వరకు తుఫాన్ దిశ మారలేదని తప్పనిసరిగా ఏ.పి. లోనే తిరుపతి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని సూచించారని ఆ మేరకు మంగళవారం రాత్రి అధికారులకు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని సూచించామని అన్నారు. ప్రధానంగా సముద్రతీర మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జాలర్లు ఎట్టి పరిస్థితిలలో ఈ నెల 10 వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్ళరాదని, నిన్న రాత్రి సమాచారం మేరకు 202 మంది జాలర్లు వేటకు వెళ్ళినట్లు తెలిసిందని అప్రమత్తం చేయడంతో 118 మంది తిరిగి వచ్చేశారని మరో 84 మంది నేటి మధ్యాహ్నం లోపు చేరుకునే విధంగా ఆ గ్రామ ప్రజలకు తెలియజేయాలని అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో రెవిన్యూ యంత్రాంగం అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి వసతి , ఆహారం , త్రాగునీరు వంటివి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని ముందస్తుగా గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, ముసలివాళ్ళను తరలించేందుకు వాహనాలను సిద్ధం చేసుకుని ఉండాలని సూచించారు. సచివాలయ సిబ్బంది స్థానికంగానే 24 గంటలు అందుబాటులో ఉండాలని అన్నారు. పంచాయితీ రాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖలు ప్రమాద చెరువులను, రహదారులను ముందుగానే గుర్తించి గస్తీ ఏర్పాటు చేసి ప్రత్యామ్నాయం కల్పించాలని ఎట్టిపరిస్థితిలలోనూ మనవ,పశు నష్టం జరగడానికి వీలు లేదని అన్నారు. పశువులను మేతకు బయటకు వెళ్ళకుండా చూసే విధంగా ఆదేశాలు ఇస్తూ అవసరమైన పశుగ్రాసం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ఇప్పటికే అన్ని రేషన్ షాపులకు నిత్యావసర వస్తువులను తరలించడం జరిగిందని ఎక్కడైనా పెండింగ్ ఉంటే నేటి సాయంత్రానికి అందజేయాల్సి ఉంటుందని, గ్యాస్, డీజల్ కొరత లేకుండా నిర్వహించే విధంగా సంబంధిత ఏజేన్సీలకు ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. త్రాగు నీరు అందుబాటులో ఉండే విధంగా గ్రామీణ నీటి పారుదల శాఖ అన్ని ఓవర్ హెడ్ ట్యాంకులలో నీటి నిల్వ ఏర్పాటు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లా పంచాయితీ అధికారి నేటి సాయంత్రం కల్లా అన్ని గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి బ్లీచింగ్ మెటీరియల్ అందుబాటులో ఉంచాలని , అంటు రోగాలకు తావివ్వరాదని అన్నారు. జిల్లా వైద్య శాఖ అవసరమైన మందులను అన్ని సి.హెచ్.సి. లు, పి.హెచ్.సి. లు, విలేజ్ హెల్త్ క్లినిక్లలో అందుబాటులో ఉంచి పునరావాస కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు కావాలని సూచించారు. పాత పాఠశాలల భవనాలను, ఇళ్ళను పరిశీలించి ఏదైనా ప్రమాదాలకు అవకాశం ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాల్సి ఉంటుందని అన్నారు. వర్షాల వల్ల జరిగే విద్యుత్ అంతరాయాన్ని నాలుగు గంటల లోపు పునరుద్ధరించే ఏర్పాట్లు చూడాలని అవసరమైన పోల్స్, కండక్టర్స్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. జిల్లాలోని తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట, గూడూరు రెవిన్యూ డివిజినల్ అధికారులు తమ పరిధిలో నిరంతర పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. జేసి డి.కె.బాలాజీ మాట్లాడుతూ గత మూడు సార్లు హెచ్చరికలు జారీ చేసినా దేవుడు దయవల్ల ప్రమాదం తప్పిందని ప్రస్తుతం ఆ పరిస్థితి కనబడడం లేదని వాతావరణ శాఖ నుండి హెచ్చరికలు జారీ అవుతున్నాయని, సమాచార వ్యవస్థ దెబ్బతినకుండా ముందుగానే సర్వీస్ ప్రొవైడర్లకు సూచనలిచ్చి అన్ని టవర్స్ లలో ఉన్న జనరేటర్లు పనిచేసేలా డీజల్ బ్యాటరీలు చెక్ చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. రేషన్ కు సంబంధించి నిత్యావసర వస్తువులు నేటి సాయంత్రం లోపు అన్ని ప్రాంతాలకు చేరేలా చూడాలని అన్నారు. 2 , 3 రోజులు జిల్లా కలెక్టర్ స్థాయి నుండి క్రింది స్థాయి వరకు కష్టపడి విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, చిన్న చిన్న వస్తువులని నిర్లక్ష్యం చేయకుండా రాత్రి సమయాలలో క్యాండిల్స్ వంటివి కూడా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస రావు, జిల్లా అధికారులు ఆర్ అండ్ బి సుధాకర్ రెడ్డి, పంచాయితీ రాజ్ ఇంజనీర్ శంకర్ నారాయణ, పంచాయితీ అధికారి రాజశేఖర్ రెడ్డి, డివిజినల్ డెవలప్మెంట్ అధికారిణి సుశీలాదేవి, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద రావు, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వరులు, జిల్లా ప్రణాళికా అధికారి అశోక్ కుమార్, ఎస్.ఈ వెల్ఫేర్ అధికారి చెన్నయ్య, బి.సి. వెల్ఫేర్ అధికారి యుగంధర్ తదితరులు పాల్గొనగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్ స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎం.పి.డి.ఓ. లు, ఎస్.హెచ్.ఓ లు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ద్రావిడ విశ్వవిద్యాలయంలో "సైబర్ క్లబ్" ప్రారంభం

విశాలాంధ్ర - కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ ఆదేశానుసారం "సైబర్ క్లబ్"ను ప్రారంభించారు. బుధవారం వర్శిటీ ఎమ్.ఎస్.సుబ్బలక్ష్మి ఆడిటోరియం ముందు యాంఫిథియేటర్ వద్ద వర్శిటీ సైబర్ క్లబ్ కోఆర్డినేటర్ డా.డి.శ్రీప్రియ, కో%-కోఆర్డినేటర్ డా.వి.కల్కెయరసిల ఆధ్వర్యంలో "సైబర్ క్లబ్"ను వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ మన పరిసరాలను ఎలా శుభ్రంగా వుంచుకుంటామో అదేవిధంగా సైబర్ నెట్‌వర్క్‌ని కూడా శుభ్రంగా వుంచుకోవాలన్నారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. భారతదేశంలో 15 సంవత్సరాలుగా చాలా మంది అమ్మాయిలు కనపడకుండా పోతున్నారని.. దీనికి సంబంధించి సైబర్ పోలీసులు భారతదేశంలో 24వేల మంది అమ్మాయిల తరలింపును అడ్డుకున్నారని తెలిపారు. వర్శిటీలో ఏర్పాటు చేసిన "సైబర్ క్లబ్" ద్వారా విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సైబర్ నేరాలను తగ్గించేందుకు అనేక చర్యలు తీసుకుంటోందని. దిశ యాప్ వంటివి మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతోందని అన్నారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగివుండాలని సూచించారు. అక్రమంగా డబ్బు సంపాదించేందుకు ఇలా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని. టెక్నాలజీని మంచికి మాత్రమే ఉపయోగించాలని కోరారు. వర్శిటీ "సైబర్ క్లబ్"లో 204 మంది విద్యార్థినీ విద్యార్థులు నమోదు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శివయ్య సేవలో మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. లోకేశ్వర వర్మ బుధవారం దర్శించుకున్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. లోకేశ్వర వర్మకు ఆలయం వద్ద శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయిలిగేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దర్శన అనంతరం శ్రీ దక్షిణ మూర్తి సన్నిధి వద్ద శ్రీకాళహస్తీశ్వర పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయులు బియ్యపు ఆకాశ రెడ్డి శేష వస్త్రంతోసత్కరించి, వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానిత బోర్డు సభ్యులు పవన్ కుమార్, దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, ఆలయ అధికారులు, అర్చకులు, కాపు సంఘ నాయకులు మందల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని చెన్నై రోడ్ లో వెలిసిన శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలోని దత్త జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి దత్తాత్రేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, సుప్రభాత సేవలు ఆగమోక్తంగా నిర్వహించి, అనంతరం దత్త పారాయణం చేపట్టారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో జరిగిన దత్త జయంతి వేడుకలలో అశేష భక్త జనం పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

మహానందీశ్వర సర్కిల్, శ్రీ భక్త కన్నప్ప సర్కిల్ కోసం స్థల పరిశీలన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మహానందీశ్వర సర్కిల్, శ్రీ భక్త కన్నప్ప సర్కిల్ కోసం స్థలాలను శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. సుదూర ప్రాంతాల నుంచి శ్రీకాళహస్తికి దర్శనానికి విచ్చేసిన భక్తులకు విజయవాడ నుంచి, చెన్నై నుంచి వచ్చే భక్తులకు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ వద్ద మహానంది విగ్రహం, ఎంజీఎం హాస్పిటల్ సర్కిల్ వద్ద భక్త కన్నప్ప విగ్రహంనీ ఏర్పాటు చేసే విధంగా స్థలమును ఆర్ అండ్ బీ అధికారులు, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్ అండ్ బీ అధికారులు, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులకు ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసే విధంగ మార్కింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈ శ్రీనివాసులు, దేవస్థానం డిఈ వేణుగోపాల్, వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, కాంట్రాక్టర్ తేజు, హరి, ఆర్ అండ్ బీ, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న శ్రీ విశాఖ శారదా పీఠం, ఉత్తరాధికారి సరస్వతీస్వామి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని శ్రీ విశాఖ శారదా పీఠం విశాఖపట్నం, ఉత్తరాధీకారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతీ స్వామి బుధవారం దర్శించుకున్నారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనార్థమై శ్రీకాళహస్తీశ్వరాలయంకు విచ్చేసిన శ్రీ విశాఖ శారదా పీఠం ఉత్తరాధీకారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మా నందేంద్ర సరస్వతీ స్వామి వారికి శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో కేవీ సాగర్ బాబు స్వాగతం పలికి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ వాయిలిగేశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయించారు. దర్శన అనంతరం శ్రీ దక్షిణ మూర్తి సన్నిధి వద్ద శ్రీకాళహస్తీశ్వర పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు శేష వస్త్రంతోసత్కరించి వేదపండితులచే ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల కలంకారి చిత్రపటాన్ని, తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు, దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ రాణా ప్రతాప్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం గురుకుల్, వేద పండితులు మారుతి శర్మ, శ్రీనివాస శర్మ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడలకు ఎల్‌ఏపీ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - గూడూరు : నవంబరు 29, 30 వ తేదీలలో హైదరాబాద్, గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సీబీఎస్ఈ సౌత్ జోన్ స్పోర్ట్స్ మీట్ (2022-23) లో పాల్గొన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఘనంగా పథకాలను సాధించారు. 4ఐ100 మీటర్ల రిలే పరుగు పందెంలో పీ. శ్రీనివాస భాను తేజ, ఎం. శ్రీనివాసులు, పీ. హర్షిత్, ఈఎస్. పాల్, బీ. శ్యామ్ కృష్ణ బంగారు పతకాలను సాధించగా, పీ. హర్షిత్ 100 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ఈఎస్. పాల్ లాంగ్ జంప్ లో వెండి పథకాన్ని సాధించగా, ఎం. సాగరిక లాంగ్ జంప్ లో వెండి పథకాన్ని, 200 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకాన్ని సాధించారు. వీరిలో బంగారు, వెండి పథకాలు సాధించిన విద్యార్థులు జనవరి నెలలో జరగబోయే జాతీయస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్, నమశ్శివాయం విద్యార్థులకు మంచి శిక్షణనిచ్చి తీర్చిదిద్దినందుకుగాను పీఈటీ ఉపాధ్యాయులు రమేష్, సౌమ్యలను పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : దేశ రక్షణ కోసం దేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి పోరాటం సాగిస్తున్న సైనికులు త్యాగాలకు వెలకట్టలేమని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ %ణఖ% బాలాజీ గారు తెలియజేశారు.త్రీసాయిధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీ ఆర్ విజయ శంకర్ రెడ్డి వారి సిబ్బంది ఎన్ సి సి విద్యార్థులు మాజీ సైనికులు జిల్లా కలెక్టర్ తిరుపతి కార్యాలయానికి చేరుకుని సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో దేశం కోసం శత్రుదేశాల సైన్యంతో మరియు టెర్రరిస్టుల తో నిత్యం పోరాటం చేస్తూ వీరమరణం పొందిన జవాన్ల కుటుంబ సభ్యులకు అండగా నిలవాల్సిన బాధ్యత దేశ ప్రజలపై ఉందన జాయింట్ కలెక్టర్ గారు వివరించారు. కేవలం యుద్ధ సమయం లోనే కాకుండా మనదేశంలో వివిధ ప్రాంతాలలో ఆకస్మికంగా సంభవించే వరదలు భూకంపాలు మరియు తుఫానులు వచ్చినప్పుడు సైనిక దళాలు చేపట్టిన సహాయ కార్యక్రమాలు దేశ ప్రజల మన్ననను మరియు అభిమానాన్ని ఎంతగానో పొందాయని ఆయన వివరించారు. కార్గిల్ యుద్ధ సమయంలోను పాకిస్తాన్ ఉగ్రవాదులపై జరిపిన సర్జికల్ దాడుల్లోనూ మన సైనికులు చూపిన ధైర్య సాహసాలు , తెగువకు మన దేశ ప్రజలందరూ గర్విస్తున్నారని ఆయన తెలిపారు .అమరవీరుల కుటుంబ సభ్యుల సంక్షేమానికి దేశ ప్రజలు విరివిగా విరాళాలు అందించాలని జాయింట్ కలెక్టర్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి శ్రీ ఆర్ విజయ శంకర్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది,ఎన్ సి సి క్యాడట్లు మరియు మాజీ సైనికులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి విద్యార్థులు హుండీ బాక్స్ ద్వారా మొదటి విరాళాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ బాలాజీ ద్వారా సేకరించారు.

ఏఐటీయూసీ హమాలి యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలకు ఆతిథ్యం ఇవ్వనున్న తిరుపతి

- ఆహ్వాన సంఘం ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ

విశాలాంధ్ర -తిరుపతి : ఏఐటియుసి అనుబంధంగా గల. ఆంధ్రప్రదేశ్ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభ జనవరి ఆఖరిలో తిరుపతిలో జరగనున్నాయి ఈ మహాసభలు జయప్రదం కోసం బైరాగి పట్టెడ లో గల గందమనేని శివయ్య భవన్ లో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు ఈ ఆహ్వాన సంఘ సమావేశానికి హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి అధ్యక్షత వహించగా .ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు .వెంకటసుబ్బయ్యలు హాజరయ్యారు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు 47 లక్షల మంది వరకు ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నారని. వారికి ఎలాంటి సంక్షేమ పథకాలు గాని .ఎలాంటి చట్టాలు గాని. హక్కులు గాని లేకుండా ఉన్నాయని ..భవన నిర్మాణ కార్మికుల వలే సంక్షేమ చట్టాన్ని.. హమాలీ కార్మికులకు కూడా సంక్షేమ చట్టం ఏర్పాటు చేయాలని .ఏఐటియుసి ఆధ్వర్యంలో చాలా కాలంగా పోరాడుతున్నామని అయినా ప్రభుత్వంలో చలనం లేదని అందుకోసం హమాలి కార్మికులందరినీ ఐక్యం చేసి రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలకు రూపకల్పన ఈ తిరుపతి నుండే జరుగుతుంది అని వారు అన్నారు .ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి. ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుమార్ రెడ్డి .రాధాకృష్ణ లు ప్రసంగించారు. వీరు మాట్లాడుతూ తిరుపతి నగరం. రాష్ట్రంలో ఉన్న హమాలీ కార్మికులకు ఆతిథ్యం ఇచ్చే అవకాశం మాకు ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమని. ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వం ఏ ఉద్దేశంతో మాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిందో. ఆ బాధ్యతలను సక్రమంగా అమలు చేయటానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని .మరియు తిరుపతి జిల్లాలు ఉన్న హమాలీ కార్మికులను భాగస్వామ్యం చేసి.వారి సహకారంతో దిగ్విజయంగా మహాసభలు నిర్వహిస్తామని. మొదటి రోజున భారీ బహిరంగ సభను తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తామని .వచ్చే ప్రతినిధులందరికీ సరైన సదుపాయాలు కల్పిస్తామని .రాష్ట్రంలో ఉన్న హమాలీ కార్మికులకు. వారి సంక్షేమానికి .పోరాట కార్యక్రమాలకు రూపకల్పన తిరుపతిలో జరగడం శుభ పరిణామం అని వారు అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ చంద్రశేఖర్ రెడ్డి . శ్రీరాములు .నాగరాణి. శివ. సర్దార్ శివ. మణి. విశ్వనాథం. గోవిందస్వామి. మంజుల. బాబు .నాగరాజు .మణి. మునికృష్ణ. జయమణి .లాజర్. ప్రమీల. కత్తి రవి.రామకృష్ణ. ఉదయ్. చిన్నబ్బ.

రాష్ట్రపతిని కలిసిన తిరుపతి సిటీఛాంబర్‌నాయకలు

విశాలాంధ్ర -తిరుపతి : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి హోదాలో తొలిసారిగా తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా చిత్తూరు జిల్లాలో 25 సంవత్సరాల కాలంలో సుమారు 1000కి పైగా విశేష సేవాకార్యక్రమాలను, కోవిడ్ లోక్డౌన్లో 184 రోజులపాటు వలస కార్మికులకు నిత్యావసర వస్తువులు, భోజనం, మస్కులు మరియు చేతి తొడుగులు అందించడంతో పాటు అనాధ పశువులకు పౌష్టిక దాణా అందించిన తిరుపతి సిటీ ఛాంబర్ కు రాష్ట్రపతి కలిసే అవకాశము కల్పించబడినది. ఈ సందర్భంగా తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షులు ఆయుబుఖాన్ రాష్ట్రపతి తిరుపతి సిటీ ఛాంబర్ కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రపతి సిటీ ఛాంబర్ సేవలను గ్రామాలకు విస్తరించాలని సూచించారు మరియు త్వరలో రాష్ట్రపతి భవన్ కు ఆహ్వానిస్తామని అన్నారు. అనంతరం తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షులు ఆయుబుఖాన్, వ్యవస్థాపక కార్యదర్శి షణ్ముగం యాదవ్, ఉపాధ్యక్షులు కె.యెస్.వాసు, పి.కరుణానిధి, ప్రో. స్టాన్లీ జయకుమార్ రాష్ట్రపతి సత్కరించి తిరుపతి అట్లాంటిస్ వరల్డ్ స్కూల్ విద్యార్థులచే చిత్రించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చిత్ర పటాన్ని రాష్ట్రపతి అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా అట్లాంటిస్ వరల్డ్ స్కూల్ విద్యార్థులను రాష్ట్రపతి గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షులు ఆయుబుఖాన్, వ్యవస్థాపక కార్యదర్శి షణ్ముగం యాదవ్, ఉపాధ్యక్షులు కె.యెస్.వాసు, పి.కరుణానిధి, ప్రో. స్టాన్లీ జయకుమార్ పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి

-సర్పంచ్ మేకలత్తూరు లలితా కరుణాకర్

విశాలాంధ్ర -ఏర్పేడు: మండలం పాపాయనాయుడుపేలో గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలి అని ఏర్పేడు మండలం పాపా నాయుడుపేట సర్పంచి మేకల త్తూరు లలితా కరుణాకర్ సూచించారు. సర్పంచ్ మేకళత్తూరు లలిత కరుణాకర్ ఆధ్వర్యంలో పాపానాయుడు పేట గ్రామ పంచాయతీ లోని అంగన్వాడి సెంటర్ నందు గర్భిణీ స్త్రీలకు, పిల్లలతల్లులకు పౌష్టికాహారం మీద అవగాహన కల్పిం చడం జరిగినది. సర్పంచ్ మేకళత్తూరు లలిత కరుణాకర్ మాట్లాడుతూ ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే చంటి పిల్లలకు ఇవ్వాలని ఆరు నెలల తరువాత అనుబంధ ఆహారము ప్రారంభించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు రక్తహీనత బారిన పడకుండా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా పంపిణీ చేసే వైయస్సార్ సంపూర్ణ పోషణ ఆహారం గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.గర్భిణీ కాలంలో రక్తహీనత రాకుండా ఆహార నియమాలు పాటిస్తూ పౌష్టికాహారం తీసుకోవాలని పేర్కొన్నారు.హిమోగ్లోబిన్ శాతం 12 శాతం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అప్పుడే సుఖ ప్రసవం జరిగి తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాపా నాయుడుపేట అంగన్వాడి టీచరు , వర్కరు మరియు గర్భిణీ స్త్రీలు, పిల్లలతల్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పోలీసు జులుం ప్రదర్శించొద్దు: డీఐజీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సామాన్యులు, నిందితులపై పోలీసు జులం ప్రదర్శించరాదని అనంతపురం రేంజ్ డీఐజీ శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పోలీసు అధికారులను హెచ్చరించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం ఆయన శ్రీకాళహస్తి డీఎస్పీ కార్యాలయానికి విచ్చేశారు. రికార్డులను పరిశీలించారు. శ్రీకాళహస్తి ప్రాంత పోలీసు అధికారుల పనితీరును ఆరాతీశారు. అనంతరం డీఐజీ మీడియానుద్దేశించి మాట్లాడుతూ... శ్రీకాళహస్తి సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు సామాన్యులు, నిందితులపై విచక్షణాధికారాలు ప్రయోగించారన్న ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి ఆరోపణలకు తావు లేకుండా ఫ్రెండ్లీ పోలీస్ గా మసులుకోవాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్ కేసుల పరిష్కారంలో పురోగతి లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో క్రైమ్ రేటు తక్కువగానే ఉన్న నేరగాళ్ల మాత్రం అధికంగా ఉన్నారనీ, వారిపై గట్టి నిఘా పెట్టాలని సూచించారు. అదేవిధంగా శ్రీకాళహస్తి కేంద్రంగా మత్తు పదార్థాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయన్న సమాచారం ఉందని... మూలాలెక్కడో గుర్తించి ముఠాను పట్టుకుం టామని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా పెడుతున్నామన్నారు. అందుకోసం ఓ ఎస్పీని నియమించినట్లు చెప్పారు. డీఎస్పీ ధర్మవరపు విశ్వనాథ్, సీఐలు కృష్ణమోహన్, విక్రమ్, ఎస్సైలు తిమ్మయ్య, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మత్స్యకారులు వేటకు వెళ్లొద్దు: జిల్లా కలెక్టర్ కే. వెంకట రమణారెడ్డి సూచన

విశాలాంధ్ర - గూడూరు : మాండోస్ తుఫాన్ తో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించడంతో తిరుపతి జిల్లా కలెక్టర్ కే. వెంకట రామిరెడ్డి జిల్లా కేంద్రం నుండి బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా నిరోధించాలన్నారు. తీరప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. అధికారులు 24గంటలూ అందుబాటులో ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే డీవిజన్, జిల్లా కేంద్రాలకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కిరణ్ కుమార్, డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి, కమిషనర్ సాయినాథ్, డివిజన్ లోని అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు భోజనం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : అంబటి సావిత్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి మనవరాలు బొద్దుల సాయి శృతి, వారి కుటుంబ సభ్యుల దాతృత్వంతో బుధవారం గూడూరు పట్టణం, గమల్లపాలెంలోని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేప్మా, మునిసిపాలిటీ నిర్వహిస్తున్న నిరాశ్రయుల వసతి గృహంలోని నిరాశ్రయులకు మద్యాహ్నం భోజనం, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు గీతారాణి, మల్లిక, పద్మ,చిన్నయ్య యునైటెడ్ ఫారమ్ గౌరవ అధ్యక్షులు ఫేమస్ ఇబ్రహీం, వసతి గృహ సిబ్బంది కలీమ్, రాహుల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌ను నిలిపివేయాలి : జనసేన

విశాలాంధ్ర - గూడూరు : చిల్లకూరు, కోట మండలాల్లో జరుగుతున్న అక్రమ సిలికా మైనింగ్ ను నిలిపివేసి పర్యావరణాన్ని, ప్రకృతి సంపదను సంరక్షించాలని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు డిమాండ్ చేశారు. బుధవారం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమ మైనింగ్ చేయడంతో పాటుగా నిబంధనలకు వ్యతిరేకంగా మైనింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వైసీపీ ప్రభుత్వం చిల్లకూరు, కోట మండలాల్లో నిబంధనలకు విరుద్ధంగా సిలికా అక్రమ మైనింగ్ నిర్వహిస్తు పర్యావరాణనికి తూట్లు పొడుస్తూ ప్రభుత్వ అదాయానికి గండికొడుతున్నారన్నారు. మైనింగ్, ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ నిబంధనలు పాటించకుండా లీజుకు ఇచ్చిన భూముల్లో 2.5 మీటర్ల లోతు తవ్వాల్సిఉండగా నిబంధనలకు విరుద్ధంగా 7 నుంచి 8 మీటర్లకు పైగా లోతుకు తవ్వడంతో పాటు ప్రకృతి సిద్ధంగా ఏర్పడ్డ సౌన కాలువలకు 50 మీటర్ల దూరం తవ్వాల్సి ఉన్నా 10 మీటర్ల దూరంలో తవ్వుతున్నారు. లీజుకు ఇచ్చిన భూమితో పాటుగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూములను లీజు భూముల్లో కలుపుకొని అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని, ప్రభుత్వ లెక్కలు ప్రకారం నెలకు సుమారు 1.50 లక్షల టన్నులు అమ్మకాలు చూపుతూ మరో లక్ష టన్నులు బిల్లులు లేకుండానే అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అలాగే అక్రమ మైనింగ్ కోసం ఎలాంటి జీవనదారం లేని పేదలు 70 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న ప్రభుత్వ భూముల తాలూకు రికార్డులను తారుమారు చేసికేసులు పెట్టడం దారుణమన్నారు. గతంలో ఈ ప్రాంతం సముద్ర మట్టంకు 30 మీటర్ల ఎత్తులో ఉండింది, కానీ అక్రమ మైనింగ్ వల్ల ఎక్కువ లోతు తవ్వడం వల్ల సునామిలు,తీవ్ర తుఫానులు, ప్రకృతి వైపరీత్యాలు సంబవిస్తే గ్రామాలకు గ్రామలు జల సమాధి అయ్యే ప్రమాదం ఏర్పడింది. భావి తరాల భవిష్యత్తు కోసం పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు ఖనిజ సంపదను కాపాడాల్సిన అన్ని శాఖల అధికారులు ఇవేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వెంటనే అక్రమ మైనింగ్ ను ఆపకపోతే జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు, పర్యావరణ ప్రేమికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ఇమ్రాన్, నాగార్జున, విష్ణు, వంశీ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకపోతే ....

ఆందోళన ఉధృతం చేస్తాం: ఎస్టీయూ

- జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా
- ఈనెల 20న చలో విజయవాడకు పిలుపు
- నేటికీ జీతాలు జమ కాకపోవడంపై తీవ్ర విమర్శ

విశాలాంధ్ర - తిరుపతి : పిఆర్సీ,డిఏలు,పిఎఫ్ రుణాలు,మెడికల్ బిల్లుల బకాయిలు చెల్లింపుల్లో తీవ్ర జాప్యానికి నిరసనగా రాష్ట్రోపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రాష్ట్ర సంఘం పిలువు మేరకు ఎస్టీ యూ తిరుపతి జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యా యులు పెద్ద ఎత్తున బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్నా శిబిరాన్ని ప్రారంభించిన ఎస్టీయూ రాష్ట్ర నేత గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ తాము నెలసరి జీతాల నుండి పొదుపు చేసు కున్న పీఎఫ్, ఏపీజీఎల్ఐల నుండి కుటుంబ,వైద్య ఖర్చులకోసం దరఖాస్తు చేసుకున్న వారికి నెలల తరబడి జాప్యం చేయడం అన్యాయమన్నారు.డిఏ బకాయిలను వెంటనేచెల్లించాల న్నారు.ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లిం చకపోతే తమ ఆందోళనను ఉధృతం చేస్తామని ఈనెల 20న చలో విజ యవాడను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎస్టీయూ తిరు పతి జిల్లా అధ్యక్షులు తాళ్లూరు శ్రీనివాసులు మాట్లాడుతూ కోవిడ్ సమయంలోని వైద్య ఖర్చులను సైతం నేటికీ చెల్లించకపో వడం, కోవిడ్తో మరణి ంచిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు నేటికీ జరపకపో వడం అన్యాయం అన్నారు.పీఆర్సీ బకాయిలను 2022 మార్చి నాటికి చెల్లిస్తామని హామీ ఇచ్చినా నేటికి చెల్లించలేదన్నారు.తాము అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి నాలుగు సంవ త్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా కమిటీలతో కాలయాపన చేస్తూ జిపిఎస్ ను తెరపైకి తేవడం అన్యాయమన్నారు.రాష్ట్ర కార్యదర్శి రమేష్‌బాబు మా ట్లాడుతూ బదిలీలు,పదోన్నతులు ఇవ్వకుండా సర్దుబాటు పేరుతో ఉపాధ్యా యులను వేధిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్ర కౌన్సిలర్ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ మున్సిపల్ టీచర్లకు పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి మునికృష్ణమనాయుడు, జిల్లా మహిళా కన్వీనర్ రేణుకాదేవి,రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ హమీద్ భాష,జిల్లా నాయకులు జగన్నాథం,వాసు, హరిబాబు, గుమ్మడిమురళి,చీమలచెంచురత్నయ్య,,సాంబశివరావు,సురేష్,గురుప్రసాద్, హరిబాబు,వాసు,ఝాన్సీ ,వినీల తదితరులు పాల్గొన్నారు. అన ంతరం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు గారికి వినతిపత్రం సమర్పించారు.

వికలాంగులు అన్ని రంగాలలో రాణించాలి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీ యూ: ఆధునిక పోటీ ప్రపం చంలో వికలాం గులు నైపు ణ్యాలను పెంపొందించుకొని అన్ని రంగాలలో రాణించాలని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంమహిళాఅధ్యయనకేంద్రంఅధ్యాపకులుడాక్టర్ కే.రాణి సూచించారు. ఇంటర్నేషనల్ డే ఆఫ్ పర్సన్స్ విత్ డిజేబిలిటీని పురస్కరిం చుకొని బుధవారం శివజ్యోతి నగర్ లోని అంధుల శరణాలయం, భవాని నగర్‌లోని యూత్ ఫర్ జాబ్ ఫౌండేషన్ ట్రైనింగ్ సెంటర్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాబ్‌ఫర్ యూత్ సిబ్బంది విజయ్ కుమార్, సలీం, సికిం దర్,విశ్వనాథ్, మహిళా అధ్యయనకేంద్రం సిబ్బంది డాక్టర్ ఎం. ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు.

'డ్రైవ్‌ఇన్‌ఫుడ్‌కోర్టు' ప్రారంభించిన బొజ్జలసుధీర్ రెడ్డి



విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం ముత్యాలమ్మగుడివీధిలో పాలవాయి హేమంత్ ఆధ్వర్యంలో డ్రైవ్ ఇన్ ఫుడ్ కోర్టు అండ్ కేఫ్ అనే దుకాణం బుధవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజ కవర్గంఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన చేతుల మీదుగాదుకాణంప్రారంభించారు. దుకాణ నిర్వాహకులు పాలవాయి హే మంత్‌ను అభినందించారు. వ్యాపారం బాగా జరగాలని ఆయన కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

సంజీవన్న కుమార్తెవివాహవేడుకల్లో ముఖ్యమంత్రి

విశాలాంధ్ర - నాయుడుపేట : నెల్లూరు నగరంలో వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు సూళ్ళూరుపేట ఎమ్మెల్యే,టీటీడీ బోర్డుమెంబర్ కిలివేటి సంజీవయ్య కుమార్తె వివాహ వేడుకలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం హాజరైనారు. నూతన వధూవరులు చి.ల.సౌ సౌజన్య, చి.డా. శ్రావణ్ కుమార్‌లను ఆశీర్వదించారు.ఈవివాహవేడుకల్లో ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పాల్గొనడానికి రేణిగుంట విమానాశ్రయం నుంచి, ప్రత్యేక హెలికాప్టర్లో నెల్లూరుకి చేరుకున్నారు. వివాహవేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొనడంతో సంజీవన్న అభిమానుల ఆనందానికి అంతేలేకుండా పోయి ంది.కళ్యాణవేడుకలకు భద్రాచలం రాముని సన్నిధి నుంచి జీలకర్ర బెల్లం, తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సంజీవయ్య ప్రత్యేకంగా తెప్పించారు. వివాహవేడుకలలో హాజరవ్వడానికి విచ్చేసిన మంత్రులను, నియోజకవర్గ నేతలను,కార్యకర్తలను,సంజీవయ్య సుభాషిణి దంపతులు సాదరంగా ఆహ్వానించారు. పెళ్లి కుమారుడు శ్రావణ్ కుమార్ గూడూరు నియోజ కవర్గం పరిధిలో, రాజకీయ చైతన్యం కలిగిన మల్లం గ్రామానికి చెందిన వ్యక్తి కావడంతో గూడూరు నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. సూళ్లూరుపేట, గూడూరు నియోజకవర్గాలు గతంలో ఉమ్మడి నెల్లూరుజిల్లాలో ఉండేవి. ప్రస్తుతం తిరుపతికి జిల్లాకు ఈరెండు నియోజకవర్గాలు కేటాయించారు. దీంతో నెల్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు, మున్సిపల్ చైర్మన్ లు, మండల అధ్యక్షులు, భారీసంఖ్యలో హాజరయ్యారు.

ఘనంగా మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతి జిల్లావెంకటగిరి పట్టణంలో అంగ రంగ వైభవంగా మన డాక్టర్ మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ భారత దేశ ఖ్యాతి చెందిన ప్రముఖ కో ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ భారత్ బయోటెక్ ఇంటర్నేష నల్ లిమిటెడ్ ఎండి సుచిత్ర ఎల్లా ప్రారం భోత్సవం నిర్వహించారు ఏం టిది మహోత్తర కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి బీద రవిచంద్ర మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి మాజీ రాష్ట్రమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురు గొండ్ల రామకృష్ణ అటహాసంగా పాల్గొని మన డాక్టర్ మస్తాన్ యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ వెంకటగిరి చేరువలో వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు సైతం వైద్యాన్ని అందుబాటులోకి రావ డం గొప్ప విశేషమని అన్నారు అనంతరం సుచిత్ర ఎలా మాట్లాడుతూ భాం తదేశ ఖ్యాతిని పెంచే విధంగా భారత్ బయోటెక్ నో కరోనా మహమ్మారిని తరిమికొట్టేందుకు ఇతర దేశా లలోకి సైతం భారతదేశం పేరు ప్రఖ్యా తులను చాటి చెప్పే విధానంలో ముందుకు తీసుకెళ్లామని అన్నారు మన డాక్టర్ మస్తాన్ యాదవ్ 25 సంవత్సరముల కాలం నుంచి సుపరిచి తుడు గా ఉన్న మస్తాన్ కు అన్నివేళలా అందుబాటులో ఉండి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వైద్య నారా యణహరి అనే విధానంలో ముందుకు నడిపి స్తాదని ఈ కార్యక్ర మంలో తెలుగుదేశంపార్టీనాయకులుఅభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

కడప స్టీల్ ప్లాంట్‌ను పూర్తిచేయండి

9 నుండి 13దాకా స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసంసీపీఐ పాదయాత్రను జయప్రదంచేయండి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి: సిపిఐ కార్యాలయంలో కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణానికై జరిగే సిపిఐ పాద యాత్ర వాల్ పోస్టర్ ను ఆవిష్కరిం చారు.ఈ సందర్భం గాసి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు, సీపీఐ, జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ ప్రత్యేక హెూదా విభజన హామీలు నెరవేర్చలేని కేంద్ర ప్రభుత్వం అడిగి తీసుకురావడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గారు రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు ప్రత్యేక హెూదా విభజన హామీల పైన పోరాటాలు ముమ్మరంగా చేసి రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు సాగిస్తూ ఈనెల 9 నుండి13 తేదీ వరకు స్టీల్ ప్లాంట్ ని నిర్మించాలని కడపలో పాదయాత్ర నిర్వహిస్తున్నారనీ ఈ పాదయాత్రకు సంఘీభావంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు, ప్రత్యేక హెూదా అంశం విభజన హామీలు తదితర అంశాల పైన నిత్యం పోరాటాల కై సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమస్యల పైన ప్రజలు తమ వంతు మద్దతును ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జె. విశ్వనాథ్, నాయకులు కె. రాదా కృష్ణ, ఎన్. శ్రీరాములు, ఎన్ డి రవి,కే.వై రాజా, కత్తి రవి, వి ఉదయ్ కుమార్, సి.కాలయ్య, రామకృష్ణ, మోహన్ రెడ్డి, వినయ్, ఓం రాజ్ తదితరులు పాల్గొన్నారు

తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండండి

- తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తుఫాను పట్ల అప్రమత్తంగా ఉండాలని తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తిరుపతి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించిందన్నారు. ఈ ప్రభావం తొట్టంబేడు మండలంపై కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నెల 10వ తేదీ వరకు వర్షాలు ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో మండల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వీలైనంత వరకు ప్రజలు బయటకు రాకుండా ఉండటం మంచిదన్నారు. తుఫాను నేపథ్యంలో అధికారులు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు ఏదైనా సమస్యలు తలెత్తితే సాయం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తుఫాను నేపథ్యంలో తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు. తుఫాను నుంచి సాయం కోరే వారు 9491077046 ఫోన్ నంబరుకు కాల్ చేయాలని సుధీర్ రెడ్డి కోరారు.

వీవోఏల నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-తొట్టంబేడు: సీఐటీయూకు అనుబంధంగా తొట్టంబేడు మండల వీవోఏల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకు న్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో తొట్టంబేడు మండల వీవోఏల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీ యూ అనుబంధ వీవోఏల సంఘం జిల్లా కార్య దర్శి లక్ష్మి హాజరయ్యారు. అధ్యక్షురాలుగా కె.ధనలక్ష్మి, కార్యదర్శిగా గెడి వేణు, ఉపాధ్యక్షులుగా వి.చాముండేశ్వరి, జి. లావణ్య, సహాయ కార్య దర్శులుగా ఎర్రయ్య, వెంకటయ్య, కోశాధికారిగా రామయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడు తూ... వీవోఏల చేత పాలకులు ఏళ్ల తరబడి గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నారే తప్ప, వారికి ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించడంలో మొం డి చేయి చూపుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న వీవోఏలను హెచ్‌ఆర్సీ పరిధిలోకి తెచ్చి వారికి కనీస వేతనం కింద రూ.26 వేలు ఇవ్వాలన్న ధోరణి ఏ మాత్రం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వీవోఏలపై రాజకీయ వేధింపులుకు దిగడం ఆనవాయితీగా మారుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు పాల్గొన్నారు.

సీతారామ పేట గ్రామంలోఇదేం కర్మ మన రాష్టానికి కార్యక్రమం

విశాలాంధ్ర - ఏర్పేడు: మండలం సీతారామ పేట గ్రామంలోఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో సీతారాంపేట గ్రామం నందు ఉదయం 11 గంటలకు ఇంటింటికి వెళ్లి ఫార్మెట్లో ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యపై నిత్యవసర ధరల పెరుగుదలపై మద్యం ధరలు పెరుగుదలపై ఇసుక మాఫియా పై అభివృద్ధి కుంటు పడడంపై రాజధాని లేనిరాష్ట్రం గా ఉండే విధానాన్ని గ్రామంలో అభివృద్ధి లేకపోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ 92612 92612 నెంబర్ కి మిస్డ్ కాల్ చేయిస్తూ ఇంటింటికి వెళ్లి కలిసి ఆనాటి చంద్రబాబు ప్రభుత్వ పాలనలో ఉన్న పథకాలను గురించి వివరిస్తూ ప్రస్తుతం వైసీపీ విధానాలను ప్రజలకు వివరించడమైనది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వారి గురువారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు కే శివ శంకర్ రెడ్డి మరో క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు నాయుడు పార్టీ నాయకులు శివాజీ రెడ్డి మురుగన్ రాచేటి సుబ్రహ్మణ్యం నరసింహులు శ్రీనివాస్ వెంకటయ్య రమణయ్య గోపాల్ రెడ్డి నిరంజన్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణలో రోగనిరోధక శక్తి పాత్ర కీలకం

- ఆచార్య దిపాంకర్ నంది
- సైన్స్ లో ఉపాధి అవకాశాలు మెండు

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: మానవాళి ఆరోగ్య పరిరక్షణలో రోగనిరోధక శక్తి పాత్ర ఎంతో కీలకమని బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యాపకులు ఆచార్య డి. దిపాంకర్ నంది పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాన్ని సందర్శించి వర్సిటీలోని జంతుశాస్త్ర విభాగం సెమినార్ హాలులో 'టి సెల్ కో- స్టిమ్యులేషన్, యాంటీ-ట్యూమర్ రెస్పాన్సెస్ అండ్ ది 2018నోబెల్ ప్రైజ్' అనే అంశంపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ విద్యార్థులకు బోధన, పరిశోధనా రంగాల్లో దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విన్నూత్న ఆవిష్కరణలకు అనువైన ప్రయోగశాలలు, అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉండాలని సూచించారు. అప్పుడే పరిశోధకులకు నాణ్యమైన పరిశోధనలు చేసేం దుకు అవకాశం ఉంటుందని చెప్పారు. వివిధ రంగాల్లోని ఆధునిక విజ్ఞానమును అందిపుచ్చుకొవాలని యువతకు పిలుపునిచ్చారు. వర్సిటీ విద్యార్థులకు దేశ, విదేశాల్లోని తన పరిశోధనా ప్రగతిని, 2018లో మెడిసిన్/ఫిజియాలజీ విభాగంలో నోబెల్ ప్రైజ్ విజేతలతో కలిసి గతంలో చేసిన పరిశోధనలను వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఆచార్య దిపాంకర్ నందిని దుశ్శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగం ఇంఛార్జి విభాగాధిపతి డాక్టర్ ఎం. రాజశేఖర్, తిరుపతి ఐజర్ అధ్యాపకులు డాక్టర్ శివకుమార్, వైరా లజీ విభాగాధిపతి డాక్టర్ రజని, అధ్యాపకులు డాక్టర్ హేమ, డాక్టర్ చరిత, ఒప్పంద అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనుషులు మారాలి - అప్పుడే దాడులు ఆగుతాయి

- రాజకీయ దాడులపై బీసీ నేత ఆల్మన్ రాజు ఆవేదన....

విశాలాంధ్ర -తిరుపతి : తాను బీసీ సంఘర్షణ సమితిని స్థాపించిన వాళ్లలో మొదటి వాడినని తాను బీసీలకు అన్యాయం జరిగితే ముందుండే వాడిని , కానీ నేడు రాజకీయ దాడులను తాను ఖండించలేదని బీసీలు అడగడం మనసును కలిచి వేసిందని.బుధవారం ప్రెస్ క్లబ్లో మీడియా ముందు (అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ కన్వీనర్ ఆల్మన్ రాజు మదనపడ్డారు.పుంగనూరు బి.రామ చంద్రయ్య యాదవ్ (జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి) పై దాడిని తాను ఖండించకపోవడానికి కారణం.ఇతను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శిస్తూ (ఓ పాటను చిత్రీకరించి) సోషల్ మీడియా తదితర వాటిల్లో ప్రసారం జరిగేలా పెద్దిరెడ్డిని ఘోరంగా అవమానించారని దీనికి ప్రతీకారంగా , పెద్దిరెడ్డి వర్గీయులు రామచంద్ర యాదవ్ ఇంటిపై భౌతిక దాడి చెయ్యిండొచ్చుమో కానీ.. ఇలాంటి రాజకీయ కక్షల , దాడులను తాను సమర్థించనన్నారు.నేటి రాష్ట్ర పాలక పార్టీకి... తమ బీసీ సంఘర్షణ సమితి అమ్ముడుపోయిందని.తమ సమితిలో సభ్యుడు తమ సంఘాన్ని ఫ్యాన్ పార్టీ వాళ్లకు అమ్మినట్లు ఉందన్నారు.. ఇటీవల జరిగిన బిపి మండల్ విగ్రహావిష్కరణలో సంఘర్షణ సమితిని స్థాపి ంచిన తనను ఆహ్వానించక పోయిన పర్వాలేదు.గానీ వైకాపాలో పనిచేస్తూ బీసీ సంఘర్షణ సమితి పగ్గాల సారధ్యం చేస్తున్న అన్నా రామచం ద్రయ్య ఫోటో గాని ఆహ్వానం గాని లేకపోవడం సరికాదన్నారు. బీసీ సంఘర్షణ సమితి సభ్యుడికి ఉన్న విలువ అధ్యక్షుడికి లేదని విమర్శిం చారు... ఏది ఏమైనా తాను వ్యక్తిగత కక్ష దాడులను ప్రోత్సహించనని స్పష్టం చేశారు.

ప్రభుత్వ వైద్యమే పేదలకు జీవనాడి

- ప్రపంచ బ్యాంకు ప్రతినిధి డాక్టర్ సందేశ్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మారుమూల గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం అందించే వైద్య సేవలు వారికి జీవనాడి లాంటిదని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి డాక్టర్ సందేశ్ పేర్కొన్నారు మండలంలోని కారణి , అలత్తూరు , పంచాయతీలోని ఆరోగ్య ఉప కేంద్రాలను బుధవారం ప్రపంచ ఆరోగ్య ప్రతినిధి డాక్టర్ సందేశ్ వైద్య సేవలు పై పరిశీలించారు, ఈయన గ్రామీణ ప్రజలకు అందించే వైద్య విధివిధానాలపై రికార్డులనువ్యాధిగ్రస్తులు నమోదు వివరాలు, టెలీమెడిసిన్ వివరాలు, రోగులకు అందించే 63 రకాల ఔషధాల లభ్యత వాటి నిల్వలు, నిర్వహణ పరిశీలించారు, గర్భవతులకు,బాలింతలకు అందించే సేవలు, చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు నిర్వహణ పై పరిశీలించారు, సంక్రమిత వ్యాధులైన క్షయ, కుష్టువ్యాధులు సమాచారం, అసంక్రమిత వ్యాధులైన రక్త పోటు, మధుమే హం వ్యాధుల సర్వే నిర్వహణ పద్ధతుల యాప్ లో నమోదును పరిశీలించారు,104 వాహనము ద్వారా కుటుంబ సాధారణ వైద్య పద్ధతి పరీక్షించే విధానాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, డి పి ఓ ప్రకాష్ సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి కే మాధవి, డాక్టర్ దివాకర్, సూపర్ వైజర్ సుబ్రహ్మణ్యం, ఎం ఎల్ హెచ్ పి మీనాక్షి ,సుప్రజ, ఆశా కార్యకర్త గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ సాధనకు కృషి

- సీనియర్ న్యాయవాది మల్లికార్జునయ్య

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అందరి సహకారంతో సమ సమాజ సాధనకు కృషి చేస్తామని సీనియర్ న్యాయవాది మల్లికార్జునయ్య తెలిపారు. శ్రీకాళహస్తి మండలంలోని రామలింగపురం గ్రామ సచివాలయంలో లింగ వివక్షత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా న్యాయవాది మల్లికార్జునయ్య మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో ముందుకు పోతున్నారని త్వరలోనే ఆడ మగ సమానంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెంది సమ సమాజం సాధ్యం చేయాలని కోరారు. ప్రభుత్వం మహిళలు కు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నదని, అత్యధికంగా మహిళలు అన్ని రంగాలలో ఎంపిక కావడం జరిగిందని, తద్వారా లింగ వివక్షత రూపు మాపాలని తెలియ చేశారు. అలాగే న్యాయ పరంగా అందరూ సమానమే అని తెలిపారు. మీకు ఏ సమస్యలు ఉన్న 15100 కు సంప్రదించాలని తెలిపారు.

డిగ్రీ కళాశాల వేడుకల్లో పాల్గొన్న కెపిపి సతీమణి

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి ఈ.ఎస్.ఎస్. డిగ్రీ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనా రాయణ రెడ్డి .ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు కెవిపి రామ చంద్ర రావు సతీమణి కోటగిరి సునీత ఈ సందర్భంగా కళాశాలలో నిర్మించిన నూతన సిసి రోడ్డును, అదనపు తరగతి గదులను ప్రారంభించి.. ఆడిటోరియం నిర్మా ణానికి శంకుస్థాపన చేసిన కోటగిరి సునీత ఈ ఎస్ ఎస్ కళాశాల అభివృద్ధిలో పాల కమండలి కృషిని అభినందించిన పలువురు ప్రముఖులు ఆకర్షించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలుఆనం కుటుంబానికి అత్యంత ఆత్మీయులైన డాక్టర్ కెవిపి రామచంద్ర రావు కుటుంబ సభ్యులు వారి సతీమణి సునీతని సాదరంగా స్వాగతించి ఘనంగా సత్కరించిన ఈ ఎస్ ఎస్ విద్యాసంస్థల ప్రతినిధులు.

డిఐజి రవి ప్రకాష్‌కు ముక్కంటి తీర్థప్రసాదాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణానికి విచ్చేసిన డిఐజి రవి ప్రకాష్ ను ఆంధ్రప్రదేశ్ రజక కులవృత్తుల సమైక్య పట్టణ అధ్యక్షులు సంజాకుల మురళి మర్యాదపూర్వకంగా కలసి శుభాకా ంక్షలు తెలిపి, శాలువాతో సన్మానించి శ్రీజ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి, అమ్మ వార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. శ్రీకాళహస్తి పట్టణానికి విచ్చే సిన డిఐజి రవి ప్రకాష్‌ను రజక కుల వృత్తుల సమైక్య తరపున పట్టణ అధ్యక్షులు సంజాకుల మురళి మర్యాద పూర్వకంగా కలిశారు. దుశ్శాలువతో సన్మానించిన అనంతరం మురళి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రాష్ట్రంలో రజకు లపై దాడులు అధికమవుతున్నాయని, రజకులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టా లని డిఐజి రవిప్రకాష్‌నుకోరారు. రజక మహిళలకు రక్షణ కరువైందని రజక మహిళపై అఘాయి త్యాలు పాల్పడే వారికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు మురళి తెలిపారు. మురళి వెంట జయ శ్యామ్ తదితరులు డీఐజీని కలిసిన వారిలో ఉన్నారు.

తెలుగుదేశంతోనే అభివృద్ధి సాధ్యం

-రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు చెప్పారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం తొట్టంబేడు మండలం కొణత నేరి, గుర్రప్పనాయుడుకండ్రిగలో 'ఇదేం ఖర్మ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాలి చలపతినాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధికారం లోకి వచ్చాక గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందన్నారు. ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యుల బతుకు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కనిపిస్తున్న అభివృద్ధి టీడీపీ హయాంలో జరిగిందన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి అండగా నిలవాలని కోరారు. శ్రీకాళహస్తిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని గెలిపించాలని గాలి చలపతినాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, మాజీ పాల సొసైటీ చైర్మన్ మునిరాజా నాయుడు, రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు లెక్కల మురళి నాయుడు, భాస్కర్, మునిరత్నం నాయుడు, వెంకటముని నాయుడు, కుప్పయ్య, పరంధామయ్య, రంగమ్మ, రమణమ్మ, మస్తానమ్మ, పవన్, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సియంను కలిసిన నాయుడుపేట రాజన్న

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట మాస్ లీడర్ బుధవారంనెల్లూరు వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసి పూలబొకేతో ఆయనను సత్కరించారు.సూళ్ళూరుపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య కుమార్తె వివాహ వేడుకలకు హాజరవడానికి అక్కడికి జగన్మోహన్ రెడ్డి చేరుకున్నారు రామిరెడ్డి రాజారెడ్డిని సంజీవయ్య ప్రత్యేకంగా ముఖ్యమంత్రి కి పరిచయం చేశారు. పార్టీ అభ్యున్నతికి కృషి చేయమని ముఖ్యమంత్రి రాజారెడ్డినీ కోరారు ఈకార్య క్రమంలో రాజారెడ్డి వెంట నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, ప్రముఖ న్యాయవాది మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్, కౌన్సిలర్లు పాలేటి నాగార్జున, పాపారెడ్డి చంద్రారెడ్డి, పార్టీ యువ నేతలు చిల్లకూరు బాలకృష్ణారెడ్డి,గుండాల సురేష్ రెడ్డి, కామిరెడ్డి రాజేష్ రెడ్డి, కాలాగంధ సునీల్,సాదు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ బిషప్ కౌన్సిల్ యునైటెడ్ క్రిస్మస్ ప్రేయర్‌హౌస్‌ను ప్రారంభించిన ప్రవీణ్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ఆధ్వర్యంలో యునైటెడ్ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లాలోని అమలాపురం పట్టణ లోని కల్వరి ప్రేయర్ హౌస్ నందు ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా, తూర్పుగోదావరి జిల్లా ,కాకినాడ జిల్లా కోనసీమ అంబేద్కర్ జిల్లా కలిపి యునైటెడ్ క్రిస్మస్ నీ బిషప్ జార్జ్ పావ పాపఫ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు .ఈ సందర్భంగా ఆయన పంచిన ప్రేమని పంచడమే క్రిస్మస్ అనే వివరించారు పదిమంది పేదలకు సహాయం చేసేటటువంటి గుణాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం బిషప్స్ కౌన్సిల్లో ఉన్న కార్యవర్గమంతా క్యాండిల్స్ వెలిగించి కేక్ ని కట్ చేసి సంబరాలు జరుపు కొన్నారు ఈ సందర్భంగా బిషప్ జార్జ్ పాపఫ్ నూతనంగా నిర్మించిన సి పి హెచ్ ప్రేయర్ హౌస్ ని ఎలమంచిలి ప్రవీణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిషప్ బాలరాజు, కార్యదర్శి బిషప్ వానాల, డేవిడ్, బిషప్ మోజెస్, బిషప్ విక్టర్ పాల్, బిషప్ నవీన్ కుమార్, బిషప్ మోహన్ రావు, బిషప్ ప్రసాద్, బిషప్ ప్రభు కుమార్ అభిషేక్ విజయ్ కుమార్, బిషప్ రత్నరాజు పాల్గొన్నారు.

మరమ్మతుల కోసం దక్షిణ క్యాబిన్ గేటు మూత

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని దక్షిణ క్యాబిన్ చెన్నై వైపు రైల్వే లైన్ మరమ్మతుల కోసం గేటు మూసివేశారు. ఒకటవ పట్టణం నుండి రెండవ పట్టణం మాళవ్యానగర్ నుండి గాంధీనగర్ వరకూ ఈ మార్గంలో ద్విచక్ర వాహనచోదకులు, పాదచారులు రాకపోకలు సాగిస్తుంటారు. గేటు మూత పడడంతో రెండున్నర కిలో మీటర్లు చుట్టు తిరిగి ఉత్తరం వైపున ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కింది వైపు నుండి వెళ్లాల్సి వస్తోంది. ఈ నెల 15వ తేదీ వరకూ మరమ్మతుల పనులు కొనసాగుతాయని గూడూరు రైల్వే జంక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు తెలిపారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలంలోని వేములపాళెం గ్రామంలో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లా డుతూరెండుక్లబ్‌లఆధ్వర్యంలోవిరివిగాసేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ల ప్రతినిధులు సుప్రభ, జీవనిరెడ్డి, నాగసూరి లక్ష్మి, స్నేహలతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో ఆర్డీఓ సమీక్ష

విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం తుఫానుపై ఆర్డీఓ కిరణ్ కుమార్ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుఫాను పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ తుఫాను హెచ్చరికల నేపద్యంలో అధికారులు గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈనెల పదో తేదీ వరకు జాలర్లు సముద్రంలో వేటకు వెళ్ళరాదని ఆయన వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి: ఏడీ గోపి నాయక్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సహాయ వ్యవసాయ సంచాలకుల వారి కార్యాలయంలో గూడూరు మండల వ్యవసాయ శాఖ సిబ్బందికి ఏడీ బి. గోపి నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మూడు రోజులు 8, 9, 10 తేదీల లో భారీ నుంచి అతి భారీ వర్ష సూచన ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నార్లు పోసుకునే, నాట్లు వేసే రైతులు, పురుగు మందులు, ఎరువులు వేసుకునే రైతులు ఈ మూడు రోజులు వర్షాలు చూచుకుని చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయ అధికారి వి. రమేష్ , టెక్నికల్ ఏఓ చెంచు రెడ్డి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

రైలులో వృద్ధునికి అస్వస్థత- ఏరియా ఆస్పత్రిలో చికిత్స

విశాలాంధ్ర - గూడూరు : సింహపురి ఎక్ ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న తిమ్మాయసముద్రం గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్ తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. హైదరాబాద్ నుండి గూడూరు వస్తున్న సింహపురి ఎక్స్ప్రెస్ రైలులో బుధవారం ప్రయాణిస్తున్న వృద్ధుడు ఉదయం 9 గంటల సమయంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే తోటి ప్రయాణీకులు గుర్తించి రైల్వే అధికారులకు సమాచారం అందించారు. బాధితుని సమాచారం మేరకు తిరుపతి జిల్లా కెవిపి పురం మండలం తిమ్మాయసముద్రం గ్రామానికి చెందిన రాజేంద్రప్రసాద్ అనే వృద్ధుడు విజయవాడ నుండి గూడూరుకు సింహపురి ఎక్ ప్రెస్ రైల్లో ప్రయాణిస్తూ ఉండగా గూడూరు రైల్వే జంక్షన్ సమీపంలోకి రైలు వస్తున్న సమయంలో ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. ప్రయాణికులు రైల్వే అధికారులకు సమాచారం ఇవ్వడంతో అస్వస్థతకు గురైన రాజేంద్ర ప్రసాద్ ను గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈమేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.